గ్రామసభల్లో గరం.. గరం

సారంగాపూర్: రేచపల్లి గ్రామసభలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

- జాబితాల్లో పేరు రాలేదని అధికారులను నిలదీసిన ప్రజలు

సారంగాపూర్/జగిత్యాల రూరల్ /కొడిమ్యాల/ కోరుట్ల రూరల్, జనవరి 23: జిల్లాలోని పలు గ్రామాల్లో గురువారం నిర్వహించిన గ్రామసభల్లో ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల జాబితాలో తమ పేరు రాలేదని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. కాగా, సారంగాపూర్ మండలం రేచపల్లి, రంగపేట, నాగునూర్, నాయకపు గూడెం, బీర్‌పూర్ మండలం మంగెళ, కమ్మునూర్, కొల్వాయి గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. రైతు భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి అర్హుల పేర్లను అధికారులు చదివి వినిపించారు. కాగా, సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామ సభలో కార్యదర్శి ఆయా పథకాలకు సంబంధించిన అర్హుల ఎంపిక వివరాలను చదివి వినిపించగా, అనర్హులను ఎంపిక చేశారని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. పథకాల కోసం ఎన్ని సార్లు దరఖాస్తు చేసుకోవాలని ప్రశ్నించారు.? వ్యవసాయ భూములు ఉన్న వారికి కూడా ఆత్మీయ భరోసాలో చోటు కల్పించారని అధికారులతో వాగ్వాదానికి దిగారు. దీంతో పోలీసులు కల్పించుకుని గొడవ జరుగకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చౌడారపు గంగాధర్ మాట్లాడుతూ, ఆయా పథకాలకు ఎంపికైన లబ్ధిదారుల జాబితాల్లో అభ్యంతరాలుంటే చెప్పాలని, అనర్హులను తొలగించి అర్హులను ఎంపిక చేస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా శాఖల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అలాగే, జగిత్యాల రూరల్ మండలం తిమ్మాపూర్‌లో నిర్వహించిన గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లకు అనర్హులను ఎంపిక చేశారని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు వేరే దేశంలో ఉన్న వారిని ఎలా ఎంపిక చేశారని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. అలాగే, జగిత్యాల అర్బన్ మండలం మోతెలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు జడ్పీ సీఈవో రఘువరన్, అధికారులు హాజరయ్యారు. కొడిమ్యాల మండలం తిప్పాయిపల్లి, పూడూర్, నాచుపల్లి, రామకిష్టాపూర్, తిర్మలాపూర్, సూరంపేట, అప్పారావుపేట గ్రామాల్లో అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. తిప్పాయిపల్లిలో అనర్హులను ఎంపిక చేశారని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. రామకిష్టాపూర్‌లో రూ. రెండు లక్షల పంట రుణం ఎప్పుడు మాఫీ చేస్తారని అధికారులను రైతులు ప్రశ్నించారు. నాచుపల్లి గ్రామంలో రైతు భరోసా ఇప్పటి వరకు రాలేదని, పింఛన్లు ఎప్పుడు పెంచుతారని అధికారులను ప్రశ్నించారు.? పూడూర్ గ్రామంలో కొంతమంది అర్హులకు పింఛన్ రావడం లేదని అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేశ్, ఎంపీడీవో స్వరూప, పశువైద్యాధికారి కమలాకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మణిదీప్, నాయబ్ తహసీల్దార్ కిరణ్‌కుమార్, పంచాయతీరాజ్ ఏఈ చంద్రశేఖర్ పాల్గొన్నారు. కోరుట్ల మండలం ఐలాపూర్, కల్లూరు, సర్పరాజ్ పల్లె, మోహన్‌రావుపేట, సంగెం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. కాగా, ఐలాపూర్ గ్రామసభకు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు హాజరయ్యారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తమ పేరు లేదని ఇద్దరు కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోళన చేపట్టి, అధికారులతో వాగ్వివాదానికి దిగారు. దీంతో అధికారులు కాంగ్రెస్ నాయకులకు సర్దిచెప్పడంతో గొడవ సద్దుమణిగింది. ఈ కార్యక్రమాల్లో ఏవో నాగమణి, ఆర్ఐ రాజేందర్‌రావు, ఏపీవో మమత, కార్యదర్శులు ప్రశాంత్, మాధవి, నవీన్, సరిత, పృథ్వీ గ్రామ పంచాయతీ, రెవెన్యూ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్లరూరల్: ఐలాపూర్ గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తమ పేరు రాలేదని ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

నేతాజీకి ఘన నివాళి

- జిల్లా వ్యాప్తంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

జగిత్యాల రూరల్/మల్లాపూర్/మేడిపల్లి/ఇబ్రహీంపట్నం/మెట్‌పల్లి రూరల్/జగిత్యాల టవర్ సర్కిల్/రాయికల్/కోరుట్ల, జనవరి 22: జిల్లా వ్యాప్తంగా గురువారం సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించారు. సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగా, జగిత్యాల రూరల్ మండలం పొరండ్ల గ్రామంలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగారెడ్డి, కమలాకర్ రావు, తోట మహేశ్, లింగన్న, శ్రీను, దివి రాజలింగం, ప్రమోద్, తోట జగన్, శ్రీనివాస్, తిరుపతి, నరేశ్, జుంబర్తి శాంత, బాలు, రాము, జలంధర్, అంజన్న పాల్గొన్నారు. మల్లాపూర్ మండలం రేగుంటలోని నేతాజీ విగ్రహానికి నేతాజీ రెడ్డిస్ యూత్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ పంచాయతీ కార్యదర్శి వినీత, నాయకులు గడ్డం అశోక్‌రెడ్డి, గణవేని మల్లేశ్‌యాదవ్, నిమ్మల భూమారెడ్డి, ఏనుగు రాజు, ఎడ్మల శశిపాల్‌రెడ్డి, కుందేళ్ల రాజేశ్, సురకంటి తిరుపతిరెడ్డి, ఇట్టెడి రాజేశ్వర్‌రెడ్డి, తిప్పనవేణి సుధాకర్, కలసాని రాజన్న, ఇట్టెడి కృష్ణారెడ్డి పాల్గొన్నారు. మేడిపల్లి, భీమారం మండల కేంద్రంతోపాటు వెంకట్రావుపేటలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కడతల వెంకటేశ్, మునుగూరి వినోద్, బూస రాకేశ్, ఎండీ చాంద్‌పాషా, బాబు గజ్జెల, ఎర్ర సంజీవ్‌రావు, గాజుల శ్రీనివాస్, బొజ్జ మహేశ్, చిలివేరి గంగారాజం, గొడిసెల రాజు, సంకపాక ప్రభాకర్, సుధవేని నర్సయ్య, సుధవేని సత్తయ్య పాల్గొన్నారు. మెట్‌పల్లి మండలం వెల్లుల్లలో నేతాజీ విగ్రహానికి మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం మాజీ అధ్యక్షుడు మారు మురళీధర్‌రెడ్డి, ముత్యాల నరేశ్, సుర్కంటి రాజ్‌కుమార్ పాల్గొన్నారు. కోరుట్ల మండలం యూసుఫ్‌నగర్‌లో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి ఈ-గల్ఫ్ యూత్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గుగ్గిల్ల తుక్కారాంగౌడ్, ఎనుగందుల సత్యనారాయణగౌడ్, వీడీసీ అధ్యక్షుడు వెల్లుల్ల శ్రీనివాస్, నాయకులు ముక్కెర లింబాద్రి, గుగ్గిల్ల సురేశ్‌గౌడ్, మల్లేశం, పల్లి రాజుగౌడ్, జయవర్ధన్, సత్యనారాయణ, రాజ్‌కుమార్, కిశోర్, రఘు, వేణు, ప్రేమ్, మహేశ్, శివ పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నంలోని పాత బస్టాండ్ వద్ద సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి యువజన సంఘాల సమితి సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యువజన సంఘాల సమితి నాయకులు కొడిమ్యాల దీపక్‌రాజ్, కంతి రమేశ్, నాంపెల్లి రమేశ్, గూడ పాపన్న, అబ్బటి రాజిరెడ్డి, చిట్యాల శ్రీనివాస్, అనిల్, బోస్, గణేశ్ పాల్గొన్నారు. జగిత్యాలలోని తహసీల్ చౌరస్తా వద్ద నేతాజీ చిత్రపటానికి భారత్ సురక్ష సమితి సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు, మ్యాన మహేశ్, పుప్పాల సత్యనారాయణ, అక్కినపెల్లి కాశీనాథం, సింగం గంగాధర్, చందా సుగుణాకర్‌రావు, ఒడ్డపెల్లి మురళి, వేముల పోచమల్లు, చీట్ల గంగాధర్, సూర్యప్రకాశ్, బండారి మల్లికార్జున్, నరేందుల శ్రీనివాస్, బండి సత్యనారాయణ, మహేశ్, గదాసు భూమయ్య, ఎడమల వెంకట్ రెడ్డి, కొత్తకొండ బాలయ్య, సిరిపురం గంగారాం, తునికి అంజన్న, సంపత్ రావు, దేవన్న, బొందుకూరి శ్రీనివాస్, విఠల్ తదితరులు పాల్గొన్నారు. రాయికల్ మండలంలో నిర్వహించిన నేతాజీ జయంతి వేడుకల్లో తహసీల్దార్ ఖయ్యూం, నేతాజీ యువజన సంఘాల నాయకులు, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని నేతాజీ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు జువ్వాడి నర్సింగరావు, జిల్లా ధనుంజయ్, గడ్డం మధు, అనిల్, శ్రీనివాస్, నాగభూషణం, విశ్వనాథం, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాలరూరల్: నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

కోరుట్ల: పట్టణంలో నేతాజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

కోరుట్ల రూరల్: యూసుఫ్‌నగర్‌లో...

మెట్‌పల్లి రూరల్: వెల్లుల్లలో..

NOTICE
IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE AT SIRCILLA
O.S. No. 21 of 2019
Between:-
Salla Jaya ...Plaintiff
And
Milukuri Laxmi and others ...Defendants
To,
D9. Pasham Raju, S/o Hari Reddy, Age: 42 Yrs, Occ: Agriculture, R/o. H.No. 3-90, Vill: Obulapuram, Mdl: Ellanthakunta, District: Rajanna Sircilla.
Whereas the above named plaintiff filed the above referred O.S. No. 21 of 2019 for suit for Partition and the above referred suit is posted to 27-01-2025 for your appearance before this Hon'ble court.
Take notice that, the above suit is posted on: 27-01-2025 at 10.30 A.M, for your appearance in person or through duly authorized Counsel, before this Hon'ble Court, failing which the matter would be adjudged in your absence.
// BY ORDER OF THE COURT //
Sd/- V. MARUTHI, ADVOCATE
Sircilla, Cell: 9959245898

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327009-AII

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

బీఆర్‌ఎస్ బలోపేతానికి కృషి చేయాలి

జగిత్యాల రూరల్, జనవరి 23: జిల్లాలో బీఆర్‌ఎస్ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత పిలుపునిచ్చారు. మండలంలోని పొరండ్ల గ్రామంలో గురువారం నిర్వహించిన బీఆర్‌ఎస్ కార్యకర్తల సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చి, మళ్లీ కేసీఆర్ సీఎం అయ్యే వరకు అందరూ కష్టపడి పని చేయాలన్నారు. మీకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యకర్తలు నిరుత్సాహ పడొద్దని, ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతై కష్టపడి పని చేయాలన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామంలోని భీమేశ్వరాలయంలో స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సమావేశంలో నాయకులు కమలాకర్ రావు, గంగారెడ్డి, తోట మహేశ్, లింగన్న, శ్రీను, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నియామకం

లక్ష్మణ్

మెట్‌పల్లి, జనవరి 23: పట్టణంలోని మాదిగ సంఘ భవనంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దూమాల గంగారాం ఆధ్వర్యంలో పట్టణ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బర్ల లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా ఎర్రవెల్లి రమేశ్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని సంఘం సభ్యులు సన్మానించి అభినందనలు తెలిపారు. ఇక్కడ నాయకులు వినోద్, శ్రీనివాస్, గంగాధర్, బర్ల రమేశ్, శశికుమార్, రాజయ్య తదితరులున్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

మాట్లాడుతున్న విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, జనవరి 23: నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ముందుకుసాగుతున్నట్లు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. ధర్మపురి పట్టణంలోని 13, 15వ వార్డుల్లో గురువారం నిర్వహించిన వార్డు సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

మాట్లాడుతున్న విప్ ఆదిశ్రీనివాస్

మేడిపల్లి, జనవరి 23: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. భీమారంలో గురువారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు ఆయన హాజరై మాట్లాడారు. వివిధ పథకాలకు పేరు రాని వారు దరఖాస్తు చేసుకోవాలని, సంబంధిత అధికారులతో విచారణ జరిపించి అర్హులందరికీ అందిస్తామని పేర్కొన్నారు. అలాగే, మేడిపల్లి మండల కేంద్రంతోపాటు పోరుమల్ల, భీమారం మండలం లింగంపేట, రాజలింగంపేట, రంగాపూర్, కమ్మరిపేటలో గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వసంత, ఎంపీడీవో పద్మావతి, ఏవో షాహిద్ అలీ, నాయబ్ తహసీల్దార్ ఆనంద్, ఎంపీవో నీరజ, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ పాల్గొన్నారు.

కోతుల బెడద నివారణకు కొండముచ్చుల ఫ్లెక్సీ

రాయికల్, జనవరి 23: భూపతిపూర్‌లోని నక్కలగుట్ట నరసింహస్వామి ఆలయానికి వచ్చే భక్తులు కోతులతో ఇబ్బందులు పడుతున్నారు. కాగా, కోతులు రాకుండా ఆలయ ఆవరణలో ఆలయ కమిటీ చైర్మన్ సంకోజి మహేశ్, అర్చకుడు వంశీకృష్ణ కొండముచ్చు ఫొటోలున్న ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

ఎన్ క్వాస్ పనుల పరిశీలన

రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి ప్రమోద్‌కుమార్

కొడిమ్యాల, జనవరి 23: పూడూర్‌లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో జరుగుతున్న ఎన్ క్వాస్ పనులను గురువారం జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. వైద్యాధికారులు పరమేశ్వరి, నరేశ్, సీహెచ్‌వో రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులివ్వాలి

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్‌వీ నాయకులు

గొల్లపల్లి, జనవరి 23: మండలంలో అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని బీఆర్‌ఎస్‌వీ మండలాధ్యక్షుడు అవారి చందు గురువారం తహసీల్దార్ వరంధన్‌కు వినతి పత్రం అందజేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు రవీందర్, ఉపాధ్యక్షుడు రాజేందర్, తిరుపతి పాల్గొన్నారు.

లక్ష పోస్టు కార్డుల ఉద్యమం

జగిత్యాల, జనవరి 23: ధర్మ సమాజ్ పార్టీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యాధికార సాధన సమితి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రికి లక్ష పోస్టు కార్డుల ఉద్యమంలో భాగంగా గురువారం జగిత్యాలలో పోస్టు కార్డులు రాశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ శివ, బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యాధికార సాధన సమితి సభ్యులు లక్ష్మీనారాయణ, అరుణ్ నేత, సురేశ్, తిరుపతి, గంగరాజం, రమేశ్, కోటేశ్, వంశీ, గంగాధర్, రాజు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

మారుతీనగర్, జనవరి 23: విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆర్టీసీ మెట్‌పల్లి డీఎం దేవరాజ్ సూచించారు. మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగహన సదస్సు నిర్వహించారు. 'రోడ్డు నిబంధనలపై విద్యార్థుల పాత్ర' అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కాగా అనంతరం పలువురు విద్యార్థులు కళాశాలకు రావడానికి సకాలంలో బస్సు నడపాలని డిపో మేనేజర్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, అధ్యాపకులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నివారణపై అవగాహన

కోరుట్ల, జనవరి 23: పట్టణంలోని లిటిల్ జీనియస్ హైస్కూల్ ఎన్‌సీసీ విద్యార్థులు గురువారం స్టూడెంట్ లెడ్ మూవ్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వాడకంతో కలిగే అనర్థాలపై అవగాహన ర్యాలీ చేపట్టారు. ఇక్కడ పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవు, ప్రిన్సిపాళ్లు కలకుంట్ల రాధాకృష్ణ, కొత్త వినోద, సంధ్యారాణి, కొత్త రాజు, విద్యార్థులు ఉన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

జగిత్యాల, జనవరి 23: జగిత్యాల పట్టణంలోని 17,18, 22, 23, 24, 38వ వార్డుల్లో పలు అభివృద్ధి పనులకు గురువారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్లు పద్మ సింగరావు, చుక్క నవీన్, పులి రమ, జుంబర్తి రాజ్‌కుమార్, గుర్రం రాము, దాసరి లావణ్య-ప్రవీణ్, ఏఈ అనిల్, నాయకులు వీరబత్తిని శ్రీనివాస్, ప్రభాత్ సింగ్ ఠాగూర్, పోతునుక మహేశ్, దుమాల రాజ్‌కుమార్, కోటేశ్వర రావు, పవన్, రంగు రమేశ్, భరత్, శ్రీనివాస్, శరత్ రావు, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలి అదృశ్యం

సారంగాపూర్, జనవరి 23: లచ్చక్కపేట గ్రామానికి చెందిన ఉప్పు రాజవ్వ అనే వృద్ధురాలు అదృశ్యమైనట్లు ఎస్ఐ దత్తాద్రి తెలిపారు. రాజవ్వ కూతురు రమ ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

వ్యాన్ బోల్తా

కొడిమ్యాల, జనవరి 23: పూడూర్ గ్రామంలోని కల్లు మండువా వద్ద జగిత్యాల-కరీంనగర్ ప్రధాన రహదారిపై మిర్చి లోడ్‌తో వెళ్తున్న వ్యాన్ అదుపుతప్పి బోల్తా పడింది. డ్రైవర్‌కు తీవ్ర గాయాలు కాగా, స్థానికులు 108 అంబులెన్సులో దవాఖానకు తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు.

పోస్టర్ ఆవిష్కరణ

పెగడపల్లి, జనవరి 23: పెగడపల్లిలో బీడీ వర్కర్స్ ఫెడరేషన్ మహా సభలకు సంబంధించిన పోస్టర్‌ను గురువారం ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల భూమేశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీడీ కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, దీనికి నిరసనగా ఈ నెల 30, 31వ తేదీల్లో కోరుట్లలో రాష్ట్ర మహా సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు వనజ, లక్ష్మి, తిరుమల, లావణ్య, శ్యామల, షరీఫా, జమున, మాణిక్యం, రాజు, రాజయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

రాయికల్, జనవరి 23: గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి సూచించారు. అయోధ్య గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. అనంతరం అల్లీపూర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఖయ్యూం, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

కొడిమ్యాల, జనవరి 23: కోనాపూర్ మాజీ ఉప సర్పంచ్ నర్సయ్య కాలు ఇటీవల ప్రమాదవశాత్తు విరిగింది. గురువారం ఆయనను చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శించారు.

సమస్యలు పరిష్కరించాలి

ధర్మపురి, జనవరి 23: తమ సమస్యలను పరిష్కరించాలని పశుసంవర్ధక శాఖ ఉద్యోగులు గురువారం రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ గోపి, అడిషనల్ డైరెక్టర్ మల్లీశ్వరీని హైదరాబాద్‌లోని కార్యాలయాల్లో కలిసి విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి, పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ధర్మపురి లక్ష్మీనరసింహా స్వామి వారి ప్రసాదం, చిత్రపటం అందజేసి శాలువాలతో సత్కరించారు. ఇక్కడ వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్, వెటర్నరీ అసిస్టెంట్లు రవి, నాగరాజు, కొండాల్, శంకర్, మహేందర్‌రెడ్డి తదితరులున్నారు.

కథలాపూర్ జడ్పీ హైస్కూల్‌కు ఎస్సెస్సీ పరీక్ష కేంద్రం

కథలాపూర్, జనవరి 23: కథలాపూర్ జడ్పీ హైస్కూల్‌కు ఎస్సెస్సీ పరీక్ష కేంద్రం కేటాయిస్తూ డీఈవో రాము ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంఈవో శ్రీనివాస్ తెలిపారు. కథలాపూర్ మండలంలో కథలాపూర్ మోడల్‌స్కూల్, గంబీర్‌పూర్, అంబారిపేట జడ్పీ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి పరీక్ష కేంద్రాలు ఉండేవన్నారు. విద్యార్థుల సంఖ్య పెరగడంతో కథలాపూర్ జడ్పీ హైస్కూల్‌కు పరీక్ష కేంద్రం కేటాయిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

విద్యార్థికి బహుమతి ప్రదానం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి

జగిత్యాల, జనవరి 23: విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి సూచించారు. జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్‌లో నేతాజీ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేయగా, ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సింగం భాస్కర్, బలరామకృష్ణ, మనాపూర్ రాజనర్సయ్య, సత్యనారాయణ రావు, గంగాధర్, హరి అశోక్‌కుమార్, కళాశాల యాజమాన్యం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

జగిత్యాల, జనవరి 23: జగిత్యాలలో స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంత్యుత్సవాలను పురస్కరించుకొని ఏబీవీపీ ఆధ్వర్యంలో ఖేల్ ఉత్సవ్-25లో భాగంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో స్థానిక ఎన్ఎస్‌వీ డిగ్రీ కళాశాల విద్యార్థులు విజేతగా నిలిచారు. కాగా, విద్యార్థులను ఎన్ఎస్‌వీ కళాశాల చైర్మన్ యాదవ్ రామకృష్ణ, అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేశ్, ప్రిన్సిపాల్ గోపు మునీందర్ రెడ్డి, కే మల్లికార్జున్, ఫిజికల్ డైరెక్టర్ సాయికృష్ణ, సాయి చందు అభినందించారు.

'విజయవంతం చేయాలి

కొడిమ్యాల, జనవరి 23: హైదరాబాద్‌లో ఈనెల 25న నిర్వహించే సీపీఎం బహిరంగ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పార్టీ నాయకులు కోరారు. మండల కేంద్రంలో గురువారం సీపీఎం బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోమటి చంద్రశేఖర్, దేవయ్య, సత్తయ్య, ఎల్లయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో ఒకరికి గాయాలు

రాయికల్, జనవరి 23: మండలంలోని దావన్‌పల్లి గ్రామానికి చెందిన భూక్యా తిరుపతిపై కుక్కలు దాడి చేయగా తీవ్ర గాయాలయ్యాయి. తిరుపతిని వెంటనే దవాఖానకు తరలించి చికిత్స అందించారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

జగిత్యాల, జనవరి 23: పట్టణంలోని టౌన్ హాల్‌లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు తాటిపాముల వినోద్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ హరికృష్ణ 75 మందికి కంటి పరీక్షలు చేశారు. ఆపరేషన్ అవసరమున్న 40 మందిని గుర్తించి రేకుర్తి కంటి దవాఖానకు తరలించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు వినోద్ కుమార్, కాసారపు లక్ష్మీనారాయణ గౌడ్, పొనగంటి సతీశ్, గుండేటి రవి, వడ్లగట్ల శంకర్, గుండేటి గంగాధర్, శ్రీరాముల సుదర్శన్, సామల శ్రీహరి, అనుమల్ల విలాస్, మేన్నేని ప్రభాకర్ రావు, దోపటి దేవదాస్, మరిపెల్లి శ్రీనివాస్, అయిల్నేని వెంకటేశ్వరరావు, గాయత్రి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొనసాగిన గ్రామసభలు

మారుతీనగర్/మల్లాపూర్/పెగడపల్లి/కోరుట్ల/మెట్‌పల్లి రూరల్/ఇబ్రహీంపట్నం/కథలాపూర్, జనవరి 23: జిల్లా వ్యాప్తంగా గురువారం గ్రామ సభలు కొనసాగాయి. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల కోసం అర్హుల ఎంపిక జాబితాను అధికారులు చదివి వినిపించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా శాఖల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.